క్లుప్తంగా

నేడు పెద్దగురువళూరులో వైద్య శిబిరం

చాపాడు: మండల పరిధిలోని పెద్దగురువళూరు గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డా.ఓబులేసు తెలిపారు. గ్రామంలోని విలేజ్ క్లీనిక్ భవనం వద్ద ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ వైద్య శిబిరంలో అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోక కల్యాణార్థం మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. వేకువజామున అగస్త్యేశ్వరస్వామికి రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అనంతరం లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహ, ఉప దేవతా హోమాలు, మృత్యుంజయ హోమాలను వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కు అందరి బాధ్యత

బద్వేలు అర్బన్: ఓటుహక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ పేర్కొన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి పౌరుడు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ అన్ని రకాల చర్యలు చేపట్టిందని తెలిపారు. మున్సిపల్ ఆర్ఓ శ్రీనివాసులబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆయా సచివాలయాల సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అమృతానగర్‌లో నాకాబందీ


ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం: మండల పరిధిలోని అమృతానగర్‌లో ఆదివారం పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. రికార్డులు లేని ఆటోలు, బైక్‌లను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే ప్రతి ఎన్నికల్లోనూ వారిపై పోలీసుల నిఘా ఉంటుందని, స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు అమృతానగర్‌లో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పార్టీల పేరుతో ఘర్షణ పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీల విధానాలను తెలుసుకొని ఓటేయండి

ప్రొద్దుటూరు క్రైం: రాజకీయ పార్టీల విధివిధానాలను తెలుసుకొని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి రామయ్య కోరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. గతంలో బీజేపీతో పొత్తు ఉన్నా రాష్ట్రానికి చంద్రబాబు ఏమీ సాధించలేకపోయారని తప్పుబట్టారు. మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకొని రాష్ట్ర ప్రజలను మోసగించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

మెరిసిన విద్యా కుసుమాలు

కాశినాయన: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఉత్తీర్ణతలో నరసాపురం మోడల్ కళాశాల బాలికలు ప్రతిభను కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో వి.విష్ణుప్రియ 1000 మార్కులకు 950 మార్కులు, బైపీసీ విభాగంలో సి.కల్యాణి 1000 మార్కులకు 888 మార్కులు, సీఈసీ విభాగంలో గురుదీపిక 1000 మార్కులకు 601 మార్కులు, ఎంఈసీ విభాగంలో మానికారెడ్డి 1000 మార్కులకు 836 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ప్రభశ్రీ 470 మార్కులకు 443 మార్కులు, బైపీసీ గ్రూపులో కె.అమూల్య 440 మార్కులకు 348 మార్కులు, సీఈసీ విభాగంలో కె.పవిత్ర 500 మార్కులకు 367 మార్కులు సాధించారు.

ఘన సన్మానం

బ్రహ్మంగారిమఠం: మైదుకూరు బార్ అసోసియన్ ప్రెసిడెంట్ న్యాయవాది బాలవెంకటయ్య యాదవ్‌ను ఆదివారం బి.మఠంలోని యాదవ అన్నదాన సత్రంలో ఘనంగా సన్మానించారు. యాదవ అన్నదాన సత్రం అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్కినేని బాలరాజు, కోశాధికారి మేకల పెద్దన్న యాదవ్ పాల్గొన్నారు.

అందరివాడు అంబేడ్కర్


ప్రొద్దుటూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


బద్వేలు అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ


పోరుమామిళ్ల: అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, నాయకులు

- ఆదర్శనీయుడు రాజ్యాంగ నిర్మాత
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి
- ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరికి ఆదర్శనీయుడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కొనియాడారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటగా పబ్లిక్ ఫైనాన్స్ సెక్టార్ చదివిన మొదటి పౌరుడు అంబేడ్కర్ అన్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రపంచ దేశాల్లో పటిష్టంగా ఉండటానికి కారణం ఆయన సేవలేనన్నారు. ఆయన కల్పించిన ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం పరిడవిల్లుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, అరసం జిల్లా అధ్యక్షుడు నాగులారపు విజయసారథి, జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్, స్టేట్ కన్వీనర్ చింతల దానమ్మ, బీకే జ్యోతి, సలీంబాయ్, కౌన్సిలర్ కమాల్‌బాషా, రజక సంఘం నాయకుడు గోటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

■ సీపీఎం కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, పట్టణ కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, సర్వేశ్వరి, రాములమ్మ, శేఖర్ బాబు, ఓబయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక విజయేశ్వరి వృద్ధాశ్రమంలో ఆదివారం అల్పాహారం ఏర్పాటు చేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు విజయశేఖర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

■ బీజేపీ ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు వంకాదరి నరేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఎన్.కుమారి, బోగా శివకల్యాణి, శివనాగిరెడ్డి, పాతకోట రాఘవేంద్రారెడ్డి, నరసింహప్రకాష్, హరికృష్ణ పాల్గొన్నారు.

■ జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు సునీత, ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ నాగరాజు, న్యాయవాది హరిత, రవి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

■ ఎమ్మార్పీఎస్, ఎస్సీ జనసంఘం ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు పసుపులేటి శివకృష్ణ, కేఎస్ రాజు, ఎంఎస్‌పీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి యాడికి రమేష్ మాదిగ, ఎస్ఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, పెద్ది రాజు, రామచంద్ర, ఓబయ్య పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

పోరుమామిళ్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేడ్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, బద్వేలు నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, యువనేత ఆదిత్యారెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచులు రుద్రవరం ప్రసాద్, రాళ్లపల్లె నరసింహులు, ఎంపీటీసీలు ఇస్మాక్, మహబూబ్‌పీర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, సాయి నారాయణరెడ్డి, యూత్ లీడర్ గిరిప్రణీత్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మాలకొండయ్య, గురప్ప పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్ : ప్రతిఒక్కరూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపునిచ్చారు. అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక నెల్లూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమసమాజాన్ని స్థాపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు వరలక్ష్మి, బిజ్జం రమణ, అనిల్, మౌలాలి, సాంబశివారెడ్డి, సుబ్బరాజు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలిచంద్ర, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్, నాయకులు చెంద్రాయుడు, ఓ.ఎస్.వి.ప్రసాద్, తలారిరత్నం, గురుమూర్తి, సంఘమిత్ర సొసైటీ అధ్యక్షుడు సొద్దలపెంచలయ్య పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

మైదుకూరు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మైదుకూరులో ఎస్టీయూ, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ తదితర సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వై.వెంకటసుబ్బయ్య, ఏపీ శ్రీనివాసులు, డీపీ సుబ్బానాయుడు, రామమోహన్, బీకే సురేష్, మనోహర్, నాగేంద్ర, ఓబన్న, మునయ్య, బీసీకే ప్రసాద్, పీర్ సాబ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

ప్రొద్దుటూరు కల్చరల్ : బీఆర్ అంబేడ్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి షెడ్యూల్డ్‌కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రగుడి చంద్రబాబు మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి చేశారన్నారు. రాష్ట్ర కార్యదర్శి మేకల శేఖర్, కోశాధికారి ఓబులేసు, మైనార్టీ నాయకుడు గౌస్‌బాషా, శ్రీనివాసులు, వినోద్, పురుషోత్తం పాల్గొన్నారు. మాలమహానాడు రాష్ట్రకార్యదర్శి అధ్యక్షుడు లక్ష్మయ్య అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి శేఖర్, ఏలియ, ప్రశాంత్, యాకోబ్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

రాజుపాళెం: రాజుపాళెంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. మాలమహానాడు (పీవీరావు వర్గం) రాయలసీమ అధ్యక్షుడు పెరుమాళ్ల నాగరాజు మాట్లాడుతూ అందరూ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకోసం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జానయ్య, రమేష్, రత్నాకర్, కిరణ్, ఏసోబ్, నాగయ్య, ప్రశాంత్, ఓబులేసు, క్రిస్టఫర్ పాల్గొన్నారు.

సావిశెట్టిపల్లె గ్రామంలో..

కాశినాయన: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని సావిశెట్టిపల్లె గ్రామంలో మాలమహానాడు జిల్లా కమిటీ సభ్యులు విజయరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ వరప్రసాద్, స్థానిక నాయకులు రఘురామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, యోహాన్, రవి, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

చియ్యపాడు గ్రామంలో..

చాపాడు: మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో ఆదివారం బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు అంబేడ్కర్ జీవిత చరిత్రనుద్దేశించి ప్రసంగించారు.


మైదుకూరు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్టీయూ నాయకులు


ప్రొద్దుటూరు కల్చరల్: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న యర్రగుడి చంద్రబాబు


రాజుపాళెం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాగరాజు


కాశినాయన: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ వరప్రసాద్

బాబు హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి

వరదరాజులరెడ్డిని ప్రశ్నించిన ఎమ్మెల్యే రాచమల్లు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నియోకవర్గానికి టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రశ్నించారు. స్థానిక తొగటవీరక్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం తొగటవీర క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు వరదరాజులరెడ్డి ఎక్కడ ఉన్నాడో ఏమి చేశాడో ఎవరికి తెలియదన్నారు. తాను కరోనాలో సైతం ప్రజలకు అండగా ఉన్నానని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో తాగునీటి పథకం పూర్తి చేసి ప్రజలందరికి నీరు అందిస్తున్నామన్నారు. తొగటవీరక్షత్రియుల ఇలవేల్పు చౌడేశ్వరిదేవి అమ్మవారికి తొలి పూజ లేకుండా వరదరాజులరెడ్డి అడ్డుకున్న విషయాన్ని ప్రస్తావించారు. తాను చౌడేశ్వరిదేవిని ఆరాదిస్తానని, ప్రతి ఎన్నికల సందర్భంగా నామినేషన్ల సందర్భంలో నందవరంలో చౌడేశ్వరిదేవి అమ్మవారికి పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికీ తొగటవీరక్షత్రియులకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో తొగటవీరక్షత్రియ కల్యాణ మండపం అధ్యక్షుడు బండారు రఘురామయ్య, గౌరవాధ్యక్షుడు పట్టుపోగుల పుల్లయ్య, కోశాధికారి బండారు సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పల్లా వెంకటసుబ్బరాయుడు, సహాయ కోశాధికారి కంభం చిన్నపుల్లయ్య, సహాయ కార్యదర్శి చౌడం వెంకటరమణ, సంఘం నాయకులు పల్లా శేషయ్య, తొగట వీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవిచంద్ర, కౌన్సిలర్లు గంజికుంట వెంకటసుబ్బమ్మ, పల్లా రమాదేవి, మోతుకూరి జయలక్ష్మి, నాటకపరిషత్ అకాడమి డైరెక్టర్ బండారు లక్ష్మీదేవి, సంఘం నాయకులు సెల్ సుబ్బయ్య పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి కుమారుడు మల్లెల మురళీధర్‌రెడ్డి ఆదివారం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సుందరయ్యకాలనీ, మీనాపురం, కొట్టాల గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. జగనన్న ప్రభుత్వం పేదలందరికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి వేంపల్లె సురేంద్రనాథ్ రెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, లింగాపురం సొసైటీ చైర్మన్ తుపాకుల ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యం, నీలాపురం సుబ్బారెడ్డి, ఎంపీటీసీ బాషా, జంగమయ్య, సోములవారిపల్లె ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వైఎంఆర్ కాలనీలోని అపార్ట్‌మెంట్లలో ఆదివారం రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి కుమారుడు రాఘవేంద్రారెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించండి

రాజుపాళెం: రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని, తిరిగి రెండో సారి ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని కొట్టాల గ్రామంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, గోపాల్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అయ్యవారిపల్లె గ్రామంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నూకనబోయిన రవీంద్ర, గజ్జల భాస్కర్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహేశ్వరరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య


ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సీఎంపై దాడికి నిరసనగా పోరుమామిళ్లలో ర్యాలీ

ఖాజీపేట: విజయవాడలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని పుల్లూరు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సీఎంపై దాడిని నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి,కడప ఆర్టీసీ జోనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, దుంపలగట్టు నాయకుడు రెడ్యం రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం

దువ్వూరు: సీఎం జగన్‌పై జరిగిన దాడి అమానుషమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ఆదివారం తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాగా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళకొండారెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఓబుళరెడ్డి, నాయకులు తుమ్మల చిన్న, పీరుజాత అతావుల్లా, భూమిరెడ్డి పెద్దకొండారెడ్డి, ముడుమాల శివశంకర్ రెడ్డి, జెట్టి హరికృష్ణ, కుంపటి ఖాజాపీర్, సర్పంచ్ చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ

పోరుమామిళ్ల: బస్సుయాత్ర ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాస్పందన చూసి ఓర్వలేకే ఆయనపై దాడికి తెగబడ్డారని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి విజయవాడలో వైయస్ జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం సాయంత్రం పోరుమామిళ్లలో విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంచి చేశాం.. ఆదరించండి

ఎమ్మెల్యే డాక్టర్ సుధ


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

బద్వేలు అర్బన్: నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులోని గాండ్లవీధి, మైదుకూరు రోడ్డు, గుప్తానగర్, వాసవి అపార్ట్‌మెంట్‌లలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మన జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, బాలమునిరెడ్డి, అల్లాబకాష్, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు చెన్నయ్య, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, శివయ్య, ముంతాజ్, చెంచయ్య, మౌలాలి, షఫి, అనిల్, శ్రీను, ప్రతాప్, సుబ్బరాజు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడప గడపకూ సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని వనంపుల పంచాయతీలో గల బాలాయపల్లె ఎస్సీకాలనీ, నందిపల్లె గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

గోపవరం: మండలంలోని పి.పి.కుంటలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బద్వేలు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ముంతాజ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, కె.రమణారెడ్డి, ఓ.వెంకటేష్, ఎస్.నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మడి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జగనన్న

బి.కోడూరు:ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారనియువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రామసముద్రం పంచాయతీలోని అక్కుపాలెం, అనుమోరుపల్లె, బీసీకాలనీలో ఆయన ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యోగానందరెడ్డి, బి.కోడూరు సర్పంచ్ మునిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరెడ్డి, చంద్ర, శ్రీరాములు పాల్గొన్నారు.

అప్రమత్తతే ఆయుధం

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు


అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎంవీఐ, అగ్నిమాపక సిబ్బంది

బద్వేలు అర్బన్: ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక స్థాయిలోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని బద్వేలు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ వి.శేఖర్‌రావు, ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ కె.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్ల వలనే అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయని, అలాగే విద్యుత్ వాడకం, గ్యాస్ వినియోగంపై అవగాహన పెంచుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల ఆత్మశాంతికై మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సబ్‌జైలు డిప్యూటీ జైలర్ కామేశ్వర్‌రావు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయం

ప్రొద్దుటూరు క్రైం: ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌బాబు, సబ్‌జైల్ సూపరింటెండెంట్ సురేష్ తెలిపారు. స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిమాపక సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రొద్దుటూరు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ 1994 ఏప్రిల్ 14న ముంబైలోని ఒక నౌకలో జరిగిన ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోయారని తెలిపారు. వారిని స్మరించుకుంటూ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోరుమామిళ్ల: స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక అధికారి నజీర్ అహమ్మద్ వారోత్సవాలు ప్రారంభించారు. ముందుగా అమరవీరులకు నివాళి అర్పించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దారు శిరీష పాల్గొన్నారు.